ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 199 మంగళవారం 12 మార్చి 2024 పేజీలు - 4 వెల -03/-

## బిజెపి - టిడిపి - జనసేన అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

- చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతల భేటీ



**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి 11):** తెలుగుదేశం, జనసేన, బీజేపీ మధ్య పొత్తు ఖరారవ్వడంతో సీట్ల సర్దుబాటుపై మూడు పార్టీలు తీవ్ర కసరత్తు చేస్తున్నాయి. ఎవరెక్కడ పోటీ చేయాలన్న దానిపై నేడు మూడు పార్టీల నేతలు చర్చిస్తున్నారు. హైదరాబాద్ నుంచి అమరావతి చేరుకున్న చంద్రబాబు పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో భేటీ అయ్యారు.సీట్ల సర్దుబాటుపై చర్చించి రెండు రోజుల్లో మలి జాబితా అభ్యర్థుల ప్రకటన చేసేలా చంద్రబాబు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ, జనసేన సీట్ల సర్దుబాటు అంశంపై పార్టీ నేతలతో ఆయన చర్చలు జరుపుతున్నారు. ఎవరు ఎక్కడ పోటీ చేయాలన్న అంశం త్వరలో కొలిక్కి తెచ్చేందుకు మూడు పార్టీలు కసరత్తును వేగవంతం చేశాయి. ప్రస్తుతం ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు చర్చలు జరుపుతున్నారు. కేంద్ర మంత్రి షెకావత్, జయంత్ పాండా, శివ ప్రకాష్, పురందేశ్వరి, తదితర బీజేపీ నేతలు చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. ఇప్పటికే తెలుగుదేశం నేతలు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి చంద్రబాబు నివాసానికి వచ్చారు. జనసేన తరఫున పవన్ కల్యాణ్ (పవన్ కళ్యాణ్), నాదెండ్ల మనోహర్ చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. సీట్ల సర్దుబాటుపై ఈ రోజు మూడు పార్టీల మధ్య కీలక చర్చలు జరుగుతున్నాయి. కాగా తెలుగుదేశం - జనసేన- బీజేపీ పొత్తుతో సీఎం జగన్‌కు వణుకు మొదలైందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ అన్నారు. వైసీపీ సిద్ధం సభకు జనాదరణ కరవైందని, అందుకే గ్రీన్ మ్యాట్ వేసి గ్రాఫిక్స్‌తో మాయ చేస్తున్నారని విమర్శించారు. అనంతపురంలో నిర్వహించిన శంఖారావం సభలో పాల్గొన్న లోకేశ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. యువతకు, ఉద్యోగులకు ఇచ్చిన ఏ హామీని వైసీపీ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన తరఫున పోటీ చేసే మరో అభ్యర్థి పేరును జనసేనాని పవన్ కల్యాణ్ ఈరోజు ప్రకటించారు. నిడదవోలు నుంచి జనసేన తరఫున పోటీ చేయటానికి కందుల దుర్గేష్? పేరును ఖరారు చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షుడిగా కందుల దుర్గేష్ పార్టీలో కీలకంగా ఉన్నారు. తెలుగుదేశంతో పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థిగా రాజమండ్రి రూరల్ సీటును కందుల దుర్గేష్ ఆశించారు.అయితే తెలుగుదేశం సిట్టింగ్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ఆ స్థానంలో ఉండటంతో దుర్గేష్‌కు న్యాయం చేస్తామని కొద్దిరోజుల క్రితం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ క్రమంలో కందుల దుర్గేష్‌కు నిడదవోలు సీటు కేటాయిస్తూ పార్టీ ప్రకటించింది. పొత్తులో భాగంగా 24 స్థానాల్లో జనసేన పోటీ చేస్తోంది. ఇందులో ఇప్పటికే ఐదుగురు అభ్యర్థులను ప్రకటించారు. తాజాగా కందుల దుర్గేష్ పేరు ప్రకటనతో మిగిలిన స్థానాలు అభ్యర్థులపై త్వరలో స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## వైకాపా మోసాలకు పరాకాష్ట

- మేదరమెట్ల సభను గ్రాఫిక్‌తో ముంచారు
- టిడిపి నేత లోకేశ్ ఘాటు విమర్శలు




## 'చంద్రబాబు సూపర్ 6 వాగ్దానాలు ఓ భూటకం..!'

- వాస్తవ గణాంకాలతో ప్రజలకు వివరించిన సీఎం జగన్ చంద్రబాబు తన సూపర్ 6కి నిధులు ఎలా సమకూరుస్తారో.. చెప్పగలరా?



**ఆంధ్ర ప్రగతి/పులివెందుల(మార్చి 11):** చంద్రబాబు ఇటీవలే సూపర్ 6 అంటూ కొన్ని వాగ్దానాలు చేశారు. ప్రస్తుతం మన వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటుగా చంద్రబాబు చెప్పిన ఈ పథకాలను అమలు చేయడానికి అయ్యే ఖర్చును లెక్కించాలని నేను ఆర్థిక శాఖను కోరాను. ప్రస్తుతం అమలు అవుతున్న పథకాల్లో కింది పథకాలు ఏ మాత్రం తొలగించలేని చాలా కీలకమైనవి". ఆ పథకాలు ఇవే.. రూ. 24,000 కోట్లతో 66 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్. రైతులకు రూ. 11,000 కోట్లతో ఉచిత విద్యుత్. రూ. 4,600 కోట్లతో పిడిఎస్ కింద రేషన్ పంపిణీ. రూ. 4,400 కోట్లతో ఆరోగ్యశ్రీ/ఆసరా/104/108 కింద ప్రజా ఆరోగ్య సంరక్షణ. రూ. 5,000 కోట్ల ఖర్చుతో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద విద్యా దీవెన , వసతి దీవెన రూ. 2,200 కోట్ల వ్యయంతో సంపూర్ణ పోషణ రూ. 1,900 కోట్ల ఖర్చుతో గోరుముద్దమొత్తంగా ఈ పథకాల కోసం మన ప్రభుత్వం సుమారు రూ. 52,700 కోట్లు ఖర్చు చేస్తోంది.'చంద్రబాబు చెప్పిన 'సూపర్ 6' వాగ్దానాల ఖర్చు రూ.73,440 కోట్లు, దానిని అమలు చేయలేరని ఆయనకు తెలుసు. దీనికి తోడు ఇటీవల చెప్పిన బీసీలకు పెన్షన్ కోసం అదనంగా రూ.13,872 కోట్లు ఖర్చవుతుంది. అంటే బాబు 'సూపర్ 6' ం 1 (బీసీ పెన్షన్) కోసం ఏడాదికి మొత్తం రూ.87,312 కోట్లు ఖర్చవుతుంది."ఈ ఖర్చును ప్రస్తుతం అమలవుతున్న కీలకమైన పథకాల ఖర్చుకు జోడిస్తే మొత్తం పథకాల అమలుకు గాను రూ. 1.4 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది."పరిపాలనలో అద్భుత సంస్కరణలు తీసుకొచ్చి, అవినీతిని నిర్మూలించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏడాదికి రూ. 75,000 కోట్ల విలువైన సంక్షేమ ప్రయోజనాలను (డిబిటి , నాన్-డిబిటి) ప్రజలకు అందించింది. కానీ చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలంటే ఏటా రూ.1.4 లక్షల కోట్లు కావాలి. ఈ నిధులను ఎలా తెస్తారనే ప్రశ్నకు చంద్రబాబు వద్ద సమాధానం ఉందా? చంద్రబాబు చెబుతున్న ఈ వాగ్దానాలు ఆచరణ సాధ్యం కాదని అసెంబ్లీలో సవివరమైన చర్చ కూడా జరిగింది.': సీఎం జగన్

## ఎన్నికల వేళ.. కేంద్రం చేతికి బ్రహ్మాస్త్రం




**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ (మార్చి 11):** దేశవ్యాప్తంగా కొన్ని నెలల పాటు హింసాత్మక పరిస్థితులు, దాడులు, నిరసన ప్రదర్శనలకు దారి తీసిన అత్యంత వివాదాస్పదమైన యాక్ట్ జాతీయ పౌరసత్వ సవరణ చట్టం. ఇది మరోసారి తెర మీదికి వచ్చింది. సార్వత్రిక ఎన్నికల వేళ.. వివాదాలకు తెర తీసినట్టవుతోంది. రెండు మూడు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశాలు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో.. పౌరసత్వ సవరణ చట్టాన్ని బీజేపీ ప్రస్తావనకు తీసుకుని రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సీఏఏను ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఓ స్పష్టతను ఇచ్చిందంటూ వార్తలు వెలువడుతున్నాయి.ఈ రాత్రికే పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి తీసుకుని రావడానికి హోం మంత్రిత్వ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సీఐఐ మార్గదర్శకాలను నోటిఫై చేయబోతోందని, దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఈ రాత్రికే విడుదల కానున్నాయనే ప్రచారం దేశ రాజధానిలోన విస్తృతంగా సాగుతోంది.రెండు, మూడు రోజుల్లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశాలు ఉండటం వల్ల అంతకంటే ముందే ఈ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని భావిస్తోన్న నేపథ్యంలో- వాటి మార్గదర్శకాలను కేంద్రం నోటిఫై చేయాలనే పట్టుదలతో ఉన్నట్టే కనిపిస్తోంది.2014 డిసెంబర్‌కు ముందు బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతరులు అంటే హిందువులు, సిక్కులు, జైనులు, బుద్ధిస్టులు, పార్సీలు, క్రిస్టియన్లకు భారత పౌరసత్వాన్ని కల్పించాలనే ఉద్దేశంతో 2019లో కేంద్ర ప్రభుత్వం జాతీయ పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.అప్పట్లో దీన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరిగాయి. ఆందోళనలు చోటు చేసుకున్నాయి. రోజుల తరబడి హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాల్లో దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగాయి. దీనితో అప్పట్లో దీన్ని తాత్కాలికంగా పక్కన పెట్టింది కేంద్ర ప్రభుత్వం.సీఏఏకు వ్యతిరేకంగా పలు రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానాలను సైతం చేశాయి. వాటిని కేంద్ర ప్రభుత్వానికి పంపించాయి. ఈ జాబితాలో తెలంగాణ, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, కేరళ ప్రభుత్వాలు ఉన్నాయి. తమిళనాడు కూడా సీఏఏ అమలుకు పెద్దగా సుముఖంగా లేవు.

## బిజెపితో టిడిపి పొత్తు వల్ల ముస్లిం ఓటు బ్యాంకు దెబ్బతినే అవకాశం ఉందా..?

**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి 11):** బిజెపితో పొత్తు టిడిపి శ్రేణులకు ఇష్టం లేదా? కొన్ని నియోజకవర్గాల్లో ఆశలు వదులుకోవాల్సిందేనా? ముస్లిం, మైనారిటీ ఓటు బ్యాంకు శత శాతం దూరమవుతుందా?అసలు బిజెపి పొత్తుకు ఒప్పుకున్నది ఎందుకు? ఇలా రకరకాల చర్చలు ఏపి పొలిటికల్ సర్కిల్లో బలంగా నడుస్తున్నాయి.ఏపీ విషయంలో బిజెపి ఆలోచన ఏమిటన్నది ఎవరికీ అంతు పట్టడం లేదు. ఇన్ని రోజులు పొత్తుల కోసం ప్రయత్నించిన చంద్రబాబుకు మోకాల డ్డిన బిజెపి అగ్రనేతలు.. ఉన్నఫలంగా ఒప్పుకోవడంపై రకరకాల అనుమానాలు తెరపైకి వస్తున్నాయి.ఏపీ విషయంలో బిజెపి ఆలోచన ఏంటన్నది అంతు పట్టడం లేదు. ఇప్పుడు ఉన్నఫలంగా జగన్ గద్దె దిగి.. చంద్రబాబు అధికారంలోకి రావాలన్నది బిజెపి ఆలోచన కాదు. 2014 నుంచి 2019 వరకు కలిసి ప్రయాణించాల్సిన చంద్రబాబు ఉన్నపలంగా బిజెపికి దూరమయ్యారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పటివరకు బిజెపికి సహకరిస్తూనే ఉన్నారు. నాడు ఎన్డీఏలో భాగస్వామ్య పక్షమైన చంద్రబాబు బిజెపిని దెబ్బతీయాలని చూశారు. కానీ జగన్ ఎన్నడు బిజెపికి పల్లెత్తు మాట అనలేదు. రాజకీయంగా డ్యామేజ్ చేసే ప్రయత్నం చేయలేదు. మరి ఈ లెక్కన చంద్రబాబు కంటే జగనే బిజెపికి బెటర్. కానీ బిజెపి మాత్రం టిడిపి వైపు వచ్చింది. దీని వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది.చంద్రబాబు గత నెలలో అగ్రనేత అమిత్ షాను కలిసి వచ్చారు. వెనువెంటనే జగన్ ఢిల్లీ వెళ్లి వచ్చారు. ప్రధాని మోదీ తో మాట్లాడి వచ్చారు. అయితే తాను ఎన్డీఏలో చేరుతానని చెప్పడం కంటే.. చంద్రబాబును చేర్చుకోవాలని సూచించి వచ్చి ఉంటారని వైసీపీ శ్రేణులు అనుమానిస్తున్నాయి. అప్పుడే తనకు ఏపీలో సంపూర్ణ విజయం దక్కుతుందని.. ఎన్నికల అనంతరం ఇదే తరహా సాయం కొనసాగుతుందని.. కేంద్ర పెద్దలకు జగన్ ఒప్పించినట్లు వైసీపీ శ్రేణులు ప్రచారం చేసుకుంటున్నాయి. అయితే ఈ పొత్తుల వ్యవహారం వెనుక పవన్ కృషి ఉందని జనసేన వర్గాలు చెబుతున్నాయి. అందుకు విరుగుడుగా వైసీపీ శ్రేణులు ఈ తరహా ప్రచారానికి దిగాయా? లేకుంటే వారు చెబుతున్నట్లు వ్యూహం ఉందా? అన్న అనుమానం అయితే కలుగుతోంది. బిజెపి అంటే ముస్లిం మైనారిటీ వర్గాల్లో ఒక రకమైన వ్యతిరేకత ఉంది. మత ప్రాతిపదిక రాజకీయాలు బిజెపి చేస్తుందని ఈ వర్గాల్లో ఆగ్రహం ఉంది. వీరితో ఎవరు జతకట్టినా ఈ వర్గాలు వ్యతిరేకంగా చూస్తాయి. అందుకే జగన్ గత ఐదు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ పరంగా స్నేహం కొనసాగిస్తున్నారు కానీ.. పార్టీ పరంగా ఎన్నడు బిజెపితో కలిసి నడవలేదు. ముస్లిం మైనారిటీ వర్గాల్లో వైసీపీకి ఎనలేని బలం ఉంది. అయితే తాజాగా పొత్తు చర్యలతో టీడీపీ వద్ద ఉన్న కొద్దిపాటి మైనారిటీల బలం తప్పకుండా చేజారు తోంది. కొన్ని నియోజకవర్గాల్లో ముస్లిం మైనారిటీ వర్గాల బలమే గెలుపోటములకు కీలకం. అటువంటి చోట్ల మాత్రం ఫలితాలు తారు మారయ్యే అవకాశం ఉంది. చిత్తూరు జిల్లా మదనపల్లె,పీలేరు, నంద్యాల జిల్లా బనగా నపల్లె, నంద్యాల ఆళ్లగడ్డ, అనంతపురం జిల్లాలో కీలక నియోజకవర్గాల్లో ముస్లింల బలం అధికం. బిజెపితో తాజాగా టిడిపి పొత్తు పెట్టుకోవడం వల్ల ఆ నియోజకవర్గాల్లో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. అందుకే వైసీపీ శ్రేణులు సైతం బిజెపితో టిడిపి పొత్తు వెనుక పవన్ లేరని.. జగన్ ఉన్నారని ప్రచారం చేసుకుంటున్నారు. అయితే ఈ తరహా రాజకీయాలకు కేంద్ర పెద్దలు అవకాశం ఇస్తారా? అన్నది ప్రశ్నగా మిగులుతోంది. వైసీపీ శ్రేణులు చేస్తున్నది ప్రచారమా? వ్యూహమా? అన్నది వారికే తెలియాలి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

మంగళవారం 12 మార్చి 2024

# డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ నాగమణి దంపతులకు ఘన సత్కారం

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 11):** నంద్యాలకు చెందిన ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ చిత్తలూరి మధుసూదనరావు జాతీయ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణుల సంఘం నుండి జాతీయ జీవన సాఫల్య పురస్కారం అందుకున్న సందర్భంగా , నంద్యాల కు చెందిన వివిధ సంస్థలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ ,దివ్యాంగుల సంక్షేమ సంఘం ,జిల్లా ఆర్యవైశ్య సంఘం, నంద్యాల క్రికెట్ అసోసియేషన్, నవనిర్మాణ సమితి ల ఆధ్వర్యంలో స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శిల్పా మోహన్ రెడ్డి, శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు ఇషాక్ బాషా ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ నాగమణి దంపతులకు శాలువా, వెండి కిరీటం,జ్ఞాపిక,సన్మాన పత్రం అందజేసి పురోహితుల వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రావు కుమారుడు డాక్టర్ మణిదీప్ డాక్టర్ మధుసూదనరావు వైద్య, కళా, సేవా రంగాలలో సాధించిన విజయాలు, చేసిన కార్యక్రమాలు, అందుకున్న పురస్కారాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అతిధులు శిల్పా మోహన రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఇసాక్ భాషా ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ మధుసూదనరావు గత 30 సంవత్సరాలకు



పైగా ప్రతిఏటా ఉచిత శస్త్ర చికిత్స శిబిరాలు నిర్వహిస్తూ వేల మందికి సేవలందించారని అదేవిధంగా కళారాధన అధ్యక్షులుగా, నటుడుగా కళా రంగ సేవలు చేశారని, మధు మణి చారిటబుల్ సొసైటీ ద్వారా పేద విద్యార్థులకు వడ్డీ లేని రుణాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు, నంద్యాల నవనిర్మాణ సమితి తరపున స్వర్గధామం పేరిట స్మశాన వాటికల అభివృద్ధి వంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చెవి ముక్కు గొంతు వైద్యరంగంలో అత్యంత ఖరీదైన అత్యాధునిక పరికరాలతో డాక్టర్ మధుసూదనరావు నంద్యాలలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి రాష్ట్రంలోనే మొట్టమొదటి స్థానంలో ఉన్నదని తెలిపారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని నంద్యాలలో అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు.

డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ వ్యక్తిగత సామాజిక బాధ్యత లో భాగంగా సమాజానికి మన వంతు సహకారం అందించాలనే ధ్యేయం తోనే తాను పనిచేస్తున్నానని, ప్రతిష్టాత్మక చండీగఢ్ కేంద్ర వైద్య సంస్థలో చెవి, ముక్కు, గొంతు స్పెషాలిటీలో పీజీ చేసిన తర్వాత విదేశాలకు వెళ్లే అవకాశం వచ్చి నప్పటికి, తన తల్లి కోరిక మేరకు తాను పుట్టి పెరిగిన నంద్యా లలోనే వైద్య సేవలు అందిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స లర్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధంశెట్టి రాజారాం, ప్రముఖ న్యాయ వాది వెదుర్ల రామచంద్రరావు, శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ,రోటరీ మాజీ గవర్నర్ రామలింగారెడ్డి, ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్ వసుధ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పీవీ సుధాకర్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు దస్తగిరి, డాక్టర్ మధుసూదన్ రావు కుటుంబ సభ్యులు డాక్టర్ మధు ప్రీతి, సింధు, ప్రణీత్, సోదరులు చిత్తలూరి శేష ఫణి ,చిత్తలూరి రాంప్రసాద్, డాక్టర్ నాగమణి సోదరులు బొగ్గరపు నాగరాజు , డాక్టర్ నాగేంద్రప్రసాద్, నంద్యాల ఐఎంఏ , లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, కళారాధన, జిల్లా ఆర్యవైశ్య సంఘం, నంద్యాల నవనిర్మాణ సమితి, దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల క్రికెట్ అసోసియేషన్ సంస్థల సభ్యులు విశేష సంఖ్యలో హాజరై డాక్టర్ మధుసూదన్ రావు డాక్టర్ నాగమణి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# స్పందన సమస్యలకు సత్వర పరిష్కారం: జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 11):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కార మార్గాలు చూపేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో స్పందన – ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ ఎ.పద్మజ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ స్పందన సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపేందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. స్పందన సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతోపాటు ఏ ఒక్క దరఖాస్తు రీఓపెన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వీకరించిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిష్కారం దొరకని సమస్యలకు సరైన కారణాలను ఎండార్స్ చేస్తూ అర్జీదారులకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో అధికారులకు అప్పగించిన



విధులు నిర్వహించి ఉత్సవాలను విజయవంతం చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో 14 రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన కూడా విజయవంతం చేయాలని కలెక్టర్ సూచిం చారు. త్వరలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడను న్నందున అధికారులకు కేటాయించిన విధులు తు.చ తప్పకుం డా పాటించి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులను సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు

1)శిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల గ్రామ నివాసితుడు షేక్ బాషా నేను పేద కుటుంబానికి చెందిన వాడనని కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని... నాకు నివసించడానికి ఇళ్ళు లేదని ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించు కున్నారు. 2)గడివేముల మండలం గడిగరేవుల గ్రామ నివాసితురాలు పి.సుశీలమ్మ మా గ్రామంలో రీ సర్వే జరగలేదని తనకు సర్వే నెం.99 లో 4.5 సెంట్లు, సర్వే నెం.299 లో ఒక ఎకరా, సర్వే నెం.313 లో 1.5 ఎకరాలు రీ సర్వే చేయించి న్యాయం చేయగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 3)బనగానపల్లె మండలం రామకృష్ణాపురం గ్రామ వృద్ధుడు చల్లా నాగన్న తనకు 71 సంవత్సరాలు వున్నాయని చాలా పేదవాడినని తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 111 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్–ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# మేదరమెట్లలో గ్రాఫిక్ మాయాజాలం

**- ప్రజలను మోసం చేయబోయి దొరికిపోయిన వైకాపా**
**- వైకాపా డొల్లతనం బయటపడింది: వర్ల రామయ్య**

**ఆంధ్ర ప్రగతి/అమరావతి (మార్చి 11):** బాపట్ల జిల్లా, మేదరమెట్లలో జగన్ 'సిద్ధం' 4వ సభకు 15 లక్షల మంది వస్తారని ప్రచారం చేసుకున్న సభ అభాసుపాలైందని.. సిద్ధం సభను ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా మయసభలా మార్చారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. గ్రాఫిక్స్‌తో ప్రజలను మభ్యపెట్టపోయి భంగపడ్డారని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేమే మళ్లీ అధికారంలోకి వస్తామని బీరాలు పలికిన సీఎం జగన్.. ఈ సభలో ఓటమిని అంగీకరించి ముందస్తు సంతకం చేశారన్నారు. ఉమ్మారెడ్డి తయారు చేసిన మేనిఫెస్టోను విసిరికొట్టి.. సభలో ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. ప్రధాన హామీలు అమలు చేయకపోగా.. 95 శాతం అమలు చేశామనడం శుద్ధ అబద్ధమని అన్నారు. మద్యపాన



నిషేధం అమలు చేసిన తరువాతనే ఓట్లు అడగడానికి వస్తానన్న హామీ ఏమైందని వర్ల రామయ్య నిలదీశారు. సింహం ఒంటరిగానే వస్తుందని బీరాలు పలికిన ముఖ్యమంత్రి జగన్.. చంద్రబాబు కూటమిని చూసి ఎందుకు భయపడుతున్నారని వర్ల రామయ్య ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం తప్పక అధికారంలోకి వస్తుందని.. వాలంటీర్ల సేవలు ఇంకా మెరుగైన రీతిలో ప్రజలకు అందేలా చేస్తామని అన్నారు. ఆర్థిక పరిపుష్టిని ఏ విధంగా మదింపు చేస్తారో చంద్రబాబుకు బాగా తెలుసునని.. ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడ చంద్రబాబు రద్దు చేయరని, మెరుగైన రీతిలో అమలు చేస్తారని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు 2014–19 హయాంలో ఏటా రూ.65 వేల కోట్లు సంక్షేమానికి ఖర్చు చేసింది వాస్తవం కాదా? అని వర్ల రామయ్య అన్నారు. చంద్రబాబు ఎన్డీయేలో చేరడం కేంద్ర సంక్షేమ పథకాలను పరుగులు పెట్టించడానికేనని అన్నారు. కందుకూరు సభలో తొక్కిసలాటలో నలుగురు చనిపోతే ఇద్దరు టీడీపీ నాయకులను అరెస్టు చేశారని, మరి నిన్న సిద్ధం సభలో ఇద్దరు చనిపోయారు, ఇంకొకరు చావు బతుకుల్లో ఉన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వైవీ సుబ్బారెడ్డిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని కోణాల నుంచి లోతుగా పరిశీలించి చంద్రబాబు హామీలిచ్చారని.. అవన్నీ తప్పక అమలు చేస్తారని వర్ల రామయ్య వ్యాఖ్యానించారు.

# వైకాపా మోసాలకు పరాకాష్ట

**- మేదరమెట్ల సభను గ్రాఫిక్‌తో ముంచారు**
**- టిడిపి నేత లోకేశ్ ఘాటు విమర్శలు**

**ఆంధ్ర ప్రగతి/అనంతపురం(మార్చి 11):** మేదరమెట్ల వైకాపా 'సిద్ధం' సభలో చూపించిన జనమంతా గ్రాఫిక్స్ అంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఒక గుంపు జనాన్ని పలుచోట్ల అమర్చారంటూ కొన్ని ఫొటోలను ఆయన బయటపెట్టారు. ఏకంగా మార్ఫింగ్ ఫొటోలు వేసిన వైనం చరిత్రలో ఎప్పుడైనా చూశారా?అని ప్రశ్నించారు. డ్రోన్ చిత్రాలు, గ్రీన్ మ్యాట్‌తో దొరికిపోయారని.. ఇప్పుడు ఏకంగా మార్ఫింగ్ చేసి ఫొటోలు వదిలారని ఎద్దేవా చేశారు. జగన్‌కు ప్రజల మద్దతు లేదని.. ఎంత ప్రయత్నించినా ఆయన్ను చిత్తుగా ఓడించడం ఖాయమని లోకేశ్ పేర్కొన్నారు. జగన్ బిల్డప్ బాబాయి... సిద్ధం సభలో డ్రోన్ చూసి భయపడ్డాడు' అంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. సోమవారం అనంతపురంలో జరిగిన శంఖారావం సభలో యువనేత మాట్లాడుతూ... సభకు జనం రారని తెలిసి గ్రాఫిక్స్ కోసం గ్రీన్ మ్యాట్ వేశారన్నారు. అరగంట అంబటి, బెట్టింగ్ స్టార్ అనిల్ తనను బండబూతులు తిట్టారని.. వాళ్లకు చెబుతున్నా.. ఎందుకు డ్రోన్ చూసి పిల్లుల్లా భయపడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. టీడీపీ–జనసేన–బీజేపీ పొత్తును చూసి జగన్ భయపడిపోతున్నారన్నారు. చంచల్ గూడ జైలులో కూడా జగన్ పేరు ఉండటం ఖాయమన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం.. 45 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. టీడీపీ – జనసేన ప్రభుత్వంలో ప్రతి ఏడాది డీఎస్సీ, పెండింగ్ పోస్టులు భర్తీచేస్తామన్నారు. మాధవ్ జిల్లా పరువే కాదు... దేశం మొత్తం పరువు తీశారన్నారు. యూట్యూబ్ స్టార్ భరత్, బూతుల స్టార్ సన్నబియ్యం సన్నాసి కొడాలి నాని అంటూ విరుచుకుపడ్డారు. టీడీపీ – జనసేన ఏర్పడిన ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామ



న్నారు. ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెల రూ.3వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2014లో టీడీపీ–బీజేపీ ఆనాడు కలిసికట్టుగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశామని... ఏనాడూ మైనార్టీ సోదరులపై దాడులు జరగలేదన్నారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తానని... పనిచేసేవారినే ప్రోత్సహిస్తా, పదవులు ఇస్తామని లోకేష్ పేర్కొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయం

**- సుమారు 100 మందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల టౌన్(మార్చి 11):**సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు, నంద్యాల టౌన్ డిఎస్పి,ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి సూచనలతో నంద్యాల టౌన్ లో ' ఉన్న ఎన్జీవోస్ కాలనీ ,గవర్నమెంట్ హాస్పిటల్,సాయిబాబానగర్,టెక్కే,పదావతి నగర్ మీదుగా,మునిసిపల్ ఆఫీసు వద్దకు నంద్యాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి,నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు ఆద్వర్యంలో బిఎస్ఎఫ్ డి.ఎస్.పి అజయ్ కుమార్ లతో కలసి సుమారు 100 బిఎస్ఎఫ్ కేంద్ర సాయుధ బలగాలతో,టౌన్ పోలీస్ సిబ్బందితో జిల్లా పోలీసులు ప్రజలకు భరోసా కల్పించేందుకు , ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పిస్తు కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు.

## ఎపిలో రోడ్ల అభివృద్ధికి పెద్దపీట

**- మోడీతోనే అభివృద్ధి ఇసాధ్యమన్న పురందేశ్వరి**



**ఆంధ్ర ప్రగతి/విజయవాడ(మార్చి 11):** భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్నదే ప్రధాని మోదీకల అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఏపీలో రూ.29,395 కోట్లతో నిర్మించిన 1134 కిలో మీటర్ల నేషనల్ హైవేలను వర్చువల్ ద్వారా ప్రధాని మోదీ సోమవారం నాడు ప్రారంభించారు. ఇందులో భాగంగా విజయవాడలో జరిగిన రాష్ట్ర పార్టీ చీఫ్ పురంధేశ్వరి, సత్యకుమార్, సీఎం రమేష్ పాల్గొన్నారు. ఏపీ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ఏపీలో రోడ్లు వేయడం వలన ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహద పడుతుందన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక అభివృద్ధిలో 11 నుంచి 5వ స్థానానికి ఎదిగామన్నారు. అందరిని ప్రగతి పథంలో నడిపిస్తూ.. భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నార న్నారు. రోడ్డు మార్గం, రైలు మార్గం, విమాన మార్గాలు అభివృద్ధి జరిగితే దేశం ఆభివృద్ధి జరుగుతుందన్నారు. 2014 ముందు రోజుకు 13 కిలోమీటర్ల మేర రోడ్లు వేసేవారని.. ఇప్పుడు రోడ్లు వేయడంలో వేగం పెరిగిందన్నారు. దేశ అభివృద్ధి అనేది నరేంద్ర మోదీతోనే సాధ్యమని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## విజయవాడ రైల్వేలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**- నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ**

**ఆంధ్ర ప్రగతి/విజయవాడ(మార్చి 11):** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో పలు ప్రాజెక్టులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈనెల 12న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారని డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఏ పాటిల్ తెలిపారు. తణుకు, బిక్కవోలు, ఏలూరుల్లో మూడు అప్ గ్రేడెడ్ గూడ్సు షెడ్లను, 67 ఓఎస్ఓపీ స్టాళ్లు, గూడూరు–బిట్రగుంట, బిట్రగుంట–కరవది– చీరాల మూడో లైన్లను, విజయవాడ బైపా?సలైన్‌ను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారని తెలిపారు. ఈ మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.3,246 కోట్లుగా పేర్కొన్నారు. వీటితో పాటు సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య రెండో వందేభారత్ రైలును ప్రారంభించనున్నట్టు తెలిపారు. విశాఖపట్నం–విజయవాడ– సికింద్రబాద్ మధ్య ప్రయాణికులకు ఈ రైలు ఉపయుక్తంగా ఉందన్నారు. విజయవాడ రైల్వే డివిజన్‌కు 15 గూడ్స్ షెడ్ల అప్‌గ్రేడేషన్ కోసం రూ. 150 కోట్లు కేటాయించిందన్నారు. తాడేపల్లి గూడెం, బయ్యారం, బిక్కవోలు, ద్వారపూడి, పడుగు పాడు, సామర్లకోట, కృష్ణాకెనాల్, ఏలూరు. గుడివాడ, తెనాలి, నిడదవోలు, పాలకొల్లు, అకివీడు, తణుకులలో గూడ్స్ షెడ్లు ఉన్నాయని తెలిపారు. అదనపు డీఆర్ఎం ఎం.శ్రీకాంత్ సీనియర్ డివిజనల్ కమర్షియల్‌మేనేజర్ వావిలపల్లి రాంబాబు, పీఆర్ఓ నుస్రత్ ఎం మంద్రుప్కర్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## పాణ్యంలో విద్యాలయాలకు, విద్యార్థులకు భద్రాత ఎక్కడ..?



**ఆంధ్ర ప్రగతి/పాణ్యం(మార్చి 11):** పాణ్యంలో 7వ అంగన్వాడీ సెంటర్‌లో గుర్తు తెలియని దుండగులు, కొంతమంది, అక్కడ ప్రతి రోజురాత్రి సమయం త్రాగుతూ, ఉంటారు నిన్న రాత్రి తాళం పగలగొట్టి బండలు పగలగగొట్టి రాళ్లు రువ్వి కరెంటు మీటర్ పగలగొట్టి విధ్వంసం చేసారు, ఈ సంఘటన కు కారణమైన వారిని వెంటనే శిక్షించాలని జిల్లా సహాయక కార్యదర్శి బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ పాణ్యం లో విద్యార్థులు కు భద్రత ఎక్కడ లేదని రెండు నెలలు కిందట స్కూల్ చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ పడగొట్టినారు. ఇలాగే రెండుసార్లు జరిగిన. అధికారులు సూపరవైజర్, ఎంఈఓ ఎలాంటి చర్యలు తీసుకోలేదుఇదేనా అభివృద్ధి. అని పాణ్యం పోలీస్టేషన్ లో దొంగతనం చేయడానికి వచ్చిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని అంగన్వాడీ సెంటర్ టీచర్. మాబున్నిసా, కంప్లయింట్ ఇచ్చారు ఇలాగే కొనసాగుతే ప్రజాసంఘాలు కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని తెలియచేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌బి వనము వెంకటాద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీ పార్టీలోకి చేరికలు





**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ(మార్చి 11):** ఉయ్యాలవాడ మండలం లోని పెద్దయమ్మనూరు గ్రామంలో ఎంపిటిసి కర్రా రాధ, సర్పంచ్ బండి మరియమ్మ, ఉప సర్పంచ్ మధు సూదన్ రెడ్డి, విద్యా కమిటి చైర్మన్ హజరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ చంద్రుడు, 6 వార్డ్ మెంబర్లు మరియు వారి అనుచర వర్గం సుమారు 180 కుటుంబాలు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో వైసీపీ ని వీడి టీడీపీ లోకి చేరారు. టిడిపిలో చేరిన వారందరికీ మాజీమంత్రి భూమా అఖిల ప్రియ, భూమా విఖ్యాత్ రెడ్డి లు కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 11):** ఈ నెల 14న నంద్యాల జిల్లాలోని బనగానపల్లిలో సి.యం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సి.ఎం పర్యటన నిమిత్తం హెలిప్యాడ్, సభాస్థలి, పార్కింగ్ ప్రదేశాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ లు పరిశీలించారు. బనగానపల్లెలో 22 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంబించనున్న సందర్భంగా హెలిప్యాడ్, ఏరియా ఆసుపత్రి, పార్కింగ్ ప్రదేశాలు, సభాస్థలి ప్రాంగణాన్ని, పరిశీలించి పలు ఆదేశాలను సంబంధిత అధికారులకు సూచించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండే విదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు, సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించే విషయంలో అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీతో పాటు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పలువురు జిల్లా అదికారులు,సంబందిత పోలీసు అదికారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇంటి స్థలాలపై స్పందించిన కలెక్టర్

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి11):** ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పరిధిలోని విలేకరులకు ఇంటి స్థలాలు త్వరగా పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ డిఆర్ఓ తో రేపు మంగళవారం 10:30 గంటలకు జిల్లా పరిధిలోని ఆర్డీవోలతో సమావేశం నిర్వహించాలని కోరారు.రెండు రోజులలో ఇంటి స్థలల పై నిర్ణయం తీసుకుంటామని జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక పూర్తయిందని స్థల సేకరణ పై రెండు రోజులలో పూర్తిస్థాయి



నిర్ణయం ప్రకటిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇంటి స్థలాల కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న కృషిని పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య కొకన్వీనర్ కాకర్ల శివ నంద్యాల పట్టణ గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ ఉపాధ్యక్షులు జాషువా కార్యదర్శులు శ్రీనివాసులు రాజు పవన్ శ్రీనివాసులు రాజు సుబ్బరాయుడు పలువురు పాల్గొన్నారు.

# ఉడుమలపురం గ్రామం అభివృద్ధి చేసింది టిడిపి

**- ఉడుమలపురంలో వైసీపీకి షాక్...**

**వైసిపి నాయకులు టిడిపిలో చేరిక**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్(మార్చి 11):** నంద్యాల ఉడుమలపురం గ్రామంలో ఉన్న వైసిపి నాయకులు టిడిపిలో చేరినట్లు మాజీ మంత్రివర్యులు , నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా ఉడుమలపురం గ్రామంలో పైరెడ్డి శివ మోహన్ రెడ్డి , ఎంపీపీ జ్వాల తిరుమలేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు జ్వాల నాగేంద్ర , కేశవరెడ్డి , రాము తో పాటు 30 కుటుంబాలు మాజీ మంత్రివర్యులు , నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో



వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ ఉడుమలపురం గ్రామాన్ని అభివృద్ధి చేసింది టిడిపి హయాంలోనే అని వైఎస్ఆర్సిపి హామీలకే పరిమితైందని అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఎన్నో ఉన్నాయని అటువంటి దానిని అభివృద్ధి చేయకుండా చేతుల దులుపుకుంటున్నన్నారు. ఉడుమలపురంలో తెలుగుదేశం పార్టీ హాయంలో ఎన్నో రోడ్లు , కాలువలు , లైటింగ్ స్తంభాలు తో పాటు ఎన్నో అభివృద్ధి పనులతో చేశామన్నారు కానీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చి దాదాపు 5 సంవత్సరాల దగ్గర కావస్తున్న ఉడుమలపురం గ్రామానికి చేసిందేమీ లేదని వాపోయారు.

# నంద్యాలలో యువకులు వైసీపీ నుండి భారీగా టిడిపి పార్టీలో చేరిక

**- నంద్యాలలో పరిశ్రమలు నెలకొల్పుతాం**

**- నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల (మార్చి 11):** నంద్యాలలో దేవ నగర్ , జగజ్జనని నగర్ , నందమూరి నగర్ నుంచి భారీగా యువకులు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప్పరి సురేష్ కుమార్ ఉప్పరి సుబ్రహ్మణ్యం వారి ఆధ్వర్యంలో బాలీశ్వరయ్య , వలి , యాసిన్ , గోవింద్ , గబ్బర్



సింగ్ , రమేష్ , గౌస్ , యూనస్ తో పాటు 150 కుటుంబాలు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని వారికి ఫిరోజ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో యువకులు నిండా మునిగారని అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చిన వైఎస్ఆర్సిపి అధికారం వచ్చిన తర్వాత యువకులకు ఏ ఒక్కటి కూడా చేయకుండా మొండిచేయి చూపిం



చిందని జిల్లాలో ఏ ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్పలేదని ఉపాధి లేక యువకులు ప్రాణాలు తీసుకునే స్టేజికి వచ్చిందని కావున ఈ వైఎస్ఆర్సిపిని చిత్తుచిత్తుగా ఓడించి తెలుగుదేశం పార్టీకి ఓటేసి చంద్రబాబు నాయుడు ని సీఎం చేసుకొని నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ ని ఎమ్మెల్యేగా చేసుకుంటే నంద్యాలలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని యువకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి, నంద్యాల టిడిపి టౌన్ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , చింతల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఎలక్ట్రోల్ బాండ్స్ వివరాలు బయటపెట్టాలి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 11):** 2019 నుండి 2023 వరకు దేశవ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఎలక్ట్రోల్ బాండ్స్ ని దేశంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలకు ఇచ్చారు. దీనిపైన సిపిఎం పార్టీ సుప్రీంకోర్టు వెళ్లి విచారించమని కోరగా సుప్రీంకోర్టు దీనిపైన విచారించి ఈ ఎలక్ట్రాన్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధమని ఇది అవినీతికి భావిస్తుందని, క్విడ్ ప్రోకో జరుగుతుందని సుప్రీంకోర్టు తేల్చింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి లక్ష్మణ్ అధ్యక్షత వహించాడు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ ,సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రాజశేఖర్, సిపిఎం పార్టీ నాయకులు గోపాల్, వెంకట లింగం ,గౌసు,రామరాజు తదితరులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు 16 రోజుల్లో గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎలక్ట్రోలు బాండ్స్ ఎవరి వద్ద నుంచి తీసుకున్నారు, ఎవరెవరికి ఇచ్చారు. వివరాలు బయట పెట్టాలని బ్యాంకును ఆదేశిస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాత్రం వివరాలు ఇవ్వాలంటే 116 రోజుల గడువు కావాలని సుప్రీంకోర్టుకు తెలిపింది. కోర్టు తీర్పును ధిక్కరించినటువంటి బ్యాంకు అధికారిని వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం నాయకులు కోరారు. బ్యాంకు అధికారి ,కేంద్ర బిజెపి ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ ఎలక్ట్రోల్ బాండ్స్ లో 80% బిజెపి పార్టీకి అందాయని వాటి వివరాలు తెలిపితే బిజెపి బండారం బయటపడుతుందని కావున కేంద్ర బిజెపి ప్రభుత్వానికి ఎస్బిఐ తొత్తు లాగా వ్యవహరిస్తుందని వారన్నారు .లక్ష కోట్ల రూపాయలు తో బ్యాంకును డిజిటలైజ్డ్ చేసి ఒక బట నొక్కితే వివరాలన్నీ వస్తాయి. కానీ వివరాలు




సేకరించడానికి 116 రోజులు గడువుకోరాన్ని బిజెపికి అవినీతిని బయటపడుతుందని ఈ రకంగా గడువు కోరారు. కార్పొరేట్ సంస్థలతో బిజెపి ఆ సంస్థలకు లబ్ధి చేకూరుస్తూ, ఆ సంస్థల ద్వారా ఎలక్ట్రోల్ బాండ్స్ కొనిపించి, బిజెపికి పార్టీ ఫండ్ గ తీసుకుంటూ రాజకీయ అవినీతికి పాల్పడుతున్న బిజెపిని బిజెపికి వత్తాసు పలుకుతున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారిని వెంటనే కోర్టు ధిక్కరణ కింద అరెస్టు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాయి ,బెన్ని ,కరుణాకర్ ,ప్రసాద్ ,సురేషు, రమణ, వెంకటేశ్వర్లు ,నాగన్న ,రవి ,తదితరులు పాల్గొన్నారు.

# చాపిరేవుల గ్రామంలో సైకిల్ ఎక్కిన వైసీపీ నేతలు

**- వైసీపీ పార్టీ చేతిలో దగాపడ్డ దళితులు**

**- చాపిరేవులలో వైసిపి పార్టీకి చెందిన 80 దళిత కుటుంబాలు టిడిపిలో చేరిక**







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 11):** నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన కీలకమైన 80 దళిత కుటుంబాలు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తులసి రెడ్డి గార్ల ఆధ్వర్యంలో టిడిపిలో చేరినట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి ఎన్.ఎం.డి ఫరూక్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా చాపిరేవుల గ్రామంలో పర్యటించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల నుండి వైసీపీ పార్టీలో దళితులు దగాపడ్డారని అంతేకాకుండా వైసిపి పార్టీలో మోసపోయారని , అన్యాయానికి గురైన వారు ఈరోజు 80 కుటుంబాల దళితులు తెలుగుదేశం పార్టీలో చేరి వైసిపి పార్టీకి భారీ షాక్ ఇచ్చారన్నారు .. సైకిల్ ఎక్కిన వైసీపీ నేతలు వలసలతో వైసిపి కుదేలవుతుందన్నారు. సహజంగా ఎవరైనా అధికారంలో ఉన్న పార్టీ వైపే ఉండాలని ప్రయత్నిస్తారు అలాంటిది చాపిరేవుల గ్రామం దళితులు పెద్ద సంఖ్యలో మహిళలు పురుషులు అధికార పార్టీ నుండి ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం పార్టీలో 80 కుటుంబాలు చేరడం జరిగిందన్నారు ఈ వైసీపీ గవర్నమెంట్ లో దళితులకు కానీ దళితుల నివసించే ప్రాంతాల్లో గాని ఎటువంటి సౌకర్యాలు చేయలేదన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చాపిరేవుల గ్రామంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మండ్ల గురప్ప, కాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడు, ప్రభాకర్ రెడ్డి, జిల్లెల్ల మధుసూదన్ రెడ్డి, జిల్లెల్ల పుల్లారెడ్డి, బీరం రామకృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, వంకిరి రామచంద్రుడు, ఎల్లయ్య, హుస్సేన్, మట్ట శేఖర్, అశోక్, ఫ్రాన్సిస్, జనసేన నాయకులు అభిషేక్, చందు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 35 వార్డు సలీమ్ నగర్ నుండి టీడీపీ వీడిన 70 కుటుంబాలు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిక





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల (మార్చి 11):** అధిక సంఖ్యలో యువత జగనన్న ధైర్యానికి, నాయకత్వానికి, పారదర్శక పాలనకు ఆకర్షితులై టీడీపీ నుండి వైఎస్సార్సీపీ వైపు రావడం సంతోషంగా ఉందని నంద్యాల మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల వైసీపీలోకి టీడీపీ నుండి వలసలు వెలువెత్తుతున్నాయి. పట్టణంలోని 35 వార్డు నుండి 70 కుటుంబాలు వార్డు కౌన్సిలర్ బషీద్,పైలట్,పెద్ద మౌలాలి, అధిల్, నాయకత్వంలో ఫరుక్, సోహెల్, ఫిర్రు ,ఇమ్రాన్ అమ్ములు, నయాజ్ ,శాదిక్ , వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ... యువత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెల్లువలా తరలి వస్తుంటే రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభంజనం ముందే తెలుస్తుందన్నారు.ఎటువంటి అజెండా లేకుండా కేవలం వారి వ్యక్తిగత అజెండాలతో టీడీపీ,బీజేపీ,జనసేన పార్టీలు ఎన్నికల్లో వస్తున్నాయని, వారికి ప్రజల గురించిన అజెండా కంటే జగనన్నను ఓడించాలన్న కక్షపూరితమై అజెండాయే ముఖ్యంగా ఉందన్నారు. వారు ప్రజలకు భవిషత్తులో ఏమి చేస్తారో చెప్పలని, కేవలం ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మన జగనన్న దేవుని దీవెనలు, మీ అందరి ఆశీర్వాదాలతో ముందుకు వెళ్తున్నాడని అన్నారు. యువత బ్రతుకితే జగనన్నలాగా బ్రతకాలని ఎవ్వరికీ తలవంచక, తలదించకుండా ధైర్యంగా ఉండాలన్న ఉద్దేశంతో వైసీపీలోకి రావడం అభినందనీయం అన్నారు. జగనన్నను ఢీ కొట్టాలంటే టీడీపీ,బీజేపీ,జనసేన పార్టీలు అంతా కలికట్టుగా వచ్చినా ఎవ్వరు ఏ శక్తి ఏమి చేయలేవన్నారు. దీనిని బట్టి చూస్తే జగనన్న ఎంత భలవంతుడో అర్థం అవుతుందన్నారు. అలాగే నంద్యాలలో శిల్పాకుటుంబాన్ని ఓడించేందుకు అనేక శక్తులు ఏకం అవుతున్నాయని, వైఎస్సార్సీపీలో ఉన్న ప్రతి ఒక్కరు సమానమేనని ఎటువంటి తేడాలు, తారతమ్యాలు లేవన్నారు. తాను కేవలం మీ అందరి తరుపున ప్రతినిధిగా శిల్పా రవిరెడ్డి మీ గళం వినిపించే వాడు అన్నారు. శిల్పాకుటుంబం, శిల్పాకార్యాలయం, ఇళ్లు ఎప్పుడు మీకు స్వాగతం పలుకుతుందని, ఎటువంటి సమస్య ఉన్నా నిర్భయంగా రావచ్చని తెలిపారు. మనమందరం ఒకే కుటుంబంగా ఉంటూ రానున్న ఎన్నికల్లో కృషిచేయాలని, కేవలం 45 రోజులు కష్టపడితే వచ్చే 5 సంవత్సరాలు మీకు సేవచేసేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు.

# అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్సిటీని వెంటనే నిర్మించాలి

**- టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహ్మద్**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 11):** టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ సమీపంలోని చంద్రబాబు హయాంలో చేపట్టిన మౌలానా అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఎదుట టీడీపీ మైనార్టీ సెల్ నాయకులతో ధర్నా నిర్వహించారు. యూనివర్సిటీ కి సంబంధించిన స్థలాన్ని టిడిపి మైనార్టీ సెల్ నాయకులతో కలిసి మౌలానా ముస్తక్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో అబ్దుల్ హక్ యూనివర్సిటీ కొరకు 120 ఎకరాలు స్థలం కేటాయించారని వైసీపీ ప్రభుత్వం వచ్చి ఐదేళ్లు అయిన కనీసం అప్పటినుంచి నేటి వరకు ఒక ఫ్లోర్ కూడా పూర్తి చేయలేదని అవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు పదవులు ఇచ్చేది అభివృద్ధి చేయడానికి కాదు ముస్లింలను మోసం చేయడానికి అని ఎద్దేవా చేశారు. వైసీపీ పార్టీలో ఉండే ముస్లిం నేతలు ఆలోచించాలని చంద్రబాబు నాయుడు హయాంలో ప్రారంభించిన ఈ ఉర్దూ యూనివర్సిటీ లో కనీసం ఒక ఇటుక కూడా కట్టలేదని వ్యక్తం చేశారు. చివరికి యూనివర్సిటీ బోర్డును కూడా ధ్వంసం చేశారు ఎందుకంటే వైసీపీ ప్రభుత్వం విధ్వంశాల ప్రభుత్వమని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జగన్ కట్టడాలను కూల్చడమే తప్ప నిర్మించడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీ, ఎస్సీ ఎస్టీ, ముస్లిం నాయకుల పై దాడులు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో గాని రాష్ట్రం విడిపోయినప్పుడు గాని ఎన్నో హజ్ హౌసులు కట్టించాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పనిచేస్తున్న మైనార్టీలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలకు సంబంధించిన సంక్షేమ పథకాలు ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే అబ్దుల్ హక్ యూనివర్సిటీ ని నిర్మించకపోతే సీఎం జగన్మోహన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉర్దహక్కు యూనివర్సిటీ నిర్మాణం కోసం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు అబ్దుల్ రషీద్, ఖజా ఫరీద్, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కరిముల్లా మరియు 200 మంది టీడీపీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**- అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని ప్రకటించాలి**

**- అగ్రిగోల్డ్ బాధితులు ఆధ్వర్యంలో స్కూటర్ ర్యాలీ**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 11):** అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని.డిపాజిట్ డబ్బులు ఇవ్వాలని చనిపోయినటువంటి వాళ్లకి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలు అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని తమ మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేస్తూ అగ్రిగోల్డ్ ఏజెంట్ కస్టమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా నగర్ వద్ద సిపిఐ పార్టీ కార్యాలయం నుండి శ్రీనివాస్ సెంటర్ వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించడము జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు అగ్రిగోల్డ్ కస్టమర్, ఏజెంట్ అసోసియేషన్. కార్యదర్శి పి.రూబెన్. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి. కె.ప్రసాద్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి కార్యదర్శి. డి.శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ.ధనుంజయుడు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు. అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి పి రూబిన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను తక్షణమే ఆదుకోవాలని చనిపోయినటువంటి వాళ్లకి 10 లక్షలు ఇస్తామని సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని అగ్రిగోల్డ్ ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సత్వరమే 20,000 50,000 డబ్బు ను విడుదల చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేయడం జరిగిందని గత కొన్ని సంవత్సరాలుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేయడం ఎంతోమంది ప్రాణాల్ని కాపాడడం జరిగిందని ధైర్యాన్ని నింపి పోరాటం నిర్వహించడం జరిగిందనిఅన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు తన మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని చర్చి ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పట్టినట్టుగా వ్యవహరించడం దుర్మార్గమని తక్షణమే అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్ డబ్బులు విడుదల చేయాలని లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితులను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని పై నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## 30 లక్షల వ్యయంతో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు

**- బసాపురం అబ్దుల్ సలాంను సన్మానించిన మసీదు కమిటీ పెద్దలు**




**ఆంధ్ర ప్రగతి/శిరివెళ్ల(మార్చి 11):** నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సీనియర్ రాజకీయ నాయకుడు, గంగుల ప్రధాన అనుచరులు, బసాపురం అబ్దుల్ సలాం గారిని మస్జిద్ ఏ ఉస్మాన్ కమిటీ పెద్దలు సోమవారం ఘనంగా సన్మానించారు. కొలిమిపేటలో గత కొన్ని సంవత్సరాల నుండి లో వోల్టేజి విద్యుత్ సరఫరా సమస్యతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ సతమతమైన కొలిమిపేట ప్రజలకు మరియు మసీదు ప్రార్థన నిర్వహణకు లో ఓల్టేజి విద్యుత్ సమస్యకు బసాపురం అబ్దుల్ సలాం శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి ని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజెంద్ర రెడ్డిని అబ్దుల్ సలాం సంప్రదించి లో వోల్టేజీ సమస్యను వివరించి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరుకు సలాం కృషిచేశారు.మంజూరు అయిన నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు ఆయా కాలనీలలో ఏర్పాటుచేసి లో వోల్టేజి సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకుగాను అబ్దుల్ సలాం గారిని పట్టు శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా బసాపురం అబ్దుల్ సలాం మాట్లాడుతూ శిరివెళ్ల మేజర్ పంచాయతీలో లో వోల్టేజీ సమస్య ఉన్న కాలనీలను విద్యుత్ సిబ్బంది ద్వారా గుర్తించి గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు గంగుల భిజెంద్ర రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించినట్లు బి అబ్దుల్ సలాంపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు బసాపురం అబ్దుల్ సలాంని సన్మానాలు అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు అభిమానాన్ని చాటుకుంటున్నారు.

## యంబాయి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించిన బేతంచెర్ల సిఐ ప్రియతం రెడ్డి



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 11):** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు డోన్ డిఎస్పి వై. శ్రీనివాస్ రెడ్డి సూచనలతో రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఉన్నత సమస్యాత్మకమైన గ్రామం అయిన యంబాయి గ్రామంలో సీఐ ప్రియతం రెడ్డి , ఎస్సై శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో రాత్రి బస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా గానీ గొడవలకు పాల్పడిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, అటువంటి వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని కావున ప్రతి ఒక్కరూ గ్రామంలో శాంతిభద్రతలకు విభాగతం కలిగించకుండా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్గొనకుండా, ఉండాలని సూచించడం అయినది అలాగే గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాల గురించి , సైబర్ మోసాల గురించి , డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పు వారీ ని నమ్మకుడదని, ఆన్లైన్ రుణాలను తీసుకోవద్దని, మహిళలు మరియు బాలబాలికల పై జరిగే నేరాల గురంచి ప్రజలకు అవగాహన కలిగించడం అయినది. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల సిఐ మరియు ఎస్ఐ , – చంద్ర శేఖరప్పా, కానిస్టేబుళ్లు మద్దిలేటి , గురుబాబు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

